సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 18 ఫిబ్రవరి 2024 : పేజీలు 8

# పాలపిట్ట సైక్లింగ్ పార్కు ఎస్టీపీ సందర్శన

## సీఎం సెక్రెటరీతో ఎండి సుదర్శన్ రెడ్డి



హైదరాబాద్ బీజేపీ న్యూస్ (సిటీ ప్రతినిధి) కొత్త గూడలోని పాలపిట్ట సైక్లింగ్ పార్కులో జలమండలి నిర్మిస్తున్న మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ఎండీ సుదర్శన్ రెడ్డి, సీఎం సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి సందర్శించారు. ఎండీ సుదర్శన్ రెడ్డి ఆయనకు ఎస్టీపీ నిర్మాణానికి సంబంధించిన సమాచారం వివరించారు. ఎస్టీపీ పనితీరు, నిర్మాణ దశలు, అందులో వాడే టెక్నాలజీ, మురుగు శుద్ధి ప్రక్రియలను సవివరంగా తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షాకాలం రాకముందే ఎస్టీపీ నిర్మాణ పనులను పూర్తి చేసి.. అందుబాటులోకి తీసుకురావాలని ఎండీకి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, సీజీఎం పద్మజ, జీఎం తిప్పన్న, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు

# సీసీ కెమెరాలు తప్పనిసరి

### ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



కొండాపూర్,మేజర్ న్యూస్ : సీసీ కెమెరాల ఏర్పాటుతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించవచ్చని శేరిలింగంపల్లి నియోగాజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు.కొండాపూర్ డివిజన్ పరిధిలోని పత్రిక నగర్ కాలనీ లో రూ. 28 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన 64 సీసీ కెమెరాలను శనివారం ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడటానికి పోలీస్ అధికారులు ఎంతగానో కృాషి చేస్తున్నారని,దీనికి ప్రజ్ఞ స్వారం ఎంతో అవసరమని అన్నారు. మిగతా 2లో



## అధ్వాన్నంగా... వీధి దీపాల నిర్వహణ



అల్వాల్ మేజర్ న్యూస్ : వెంకటాపురం డివిజన్ పరిధిలో వీధి దీపాల నిర్వహణ అధ్వా న్నంగా మారిందన్న విమ ర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యం గాశివ నగర్ కాలనీలో పగ లంతా ఈ వీధి దీపాలు వెలుగుతుంటాయని, రాత్ర అయితే మాత్రం కటిక చీకటి అలుము కుంటుందని స్థాని కులు వాపోతున్నారు. గథ కొద్ది రోజులుగా ఈ వీధి దీపా లు ఇలానే ఉంటు న్నాయ ని తమ గోడు ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు తెలిపా రు. సంబంధిత అధికారు ల నిర్లక్ష్యం వల్ల తమకు తీవ్ర అసౌకర్యంగా ఉంద ని పాదచారులు ఆవేదన చెందుతున్నారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారి పని తీరుందని స్థానికులు అసంతృాఎప్తి వ్యక్తం చేస్తు న్నారు.సమయ పాలన పాటించకుండా మొద్దు నిద్రలో ఉంటున్నారని కాలనీవాసులు మండి పడుతున్నారు. ఇకనైనా తమ విధుల నిర్వహణపై శ్రద్ధ చూపి,వీధుల్లో విద్యు త్ దీపాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, స్థానిక ప్రజలు కోరుతు న్నారు

## జిహెచ్ఎంసిని సందర్శించిన జాతీయ సఫాయి కర్మచారి చైర్మన్ వెంకటేశన్

### చైర్మన్ వెంకటేశన్‌కు అన్ని వివరాలు వెల్లడించిన జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : జిహెచ్ఎంసి లో పని చేస్తున్న శానిటేషన్ కార్మికుల కోసం చేపడుతున్న పథకాల అమలును జాతీయ కర్మచారి చైర్మన్ వెంకటేషన్ శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి వివిధ విభాగాలలో శానిటేషన్ వర్కర్స్, సఫాయి కర్మచారి అసోసియేషన్ ప్రతినిధులు చైర్మన్ కు వినతి పత్రాలు సమర్పించారు. మిగతా 2లో

# జిహెచ్ఎంసిని సందర్శించిన జాతీయ సఫాయి కర్మ చారి చైర్మన్ వెంకటేశన్

**మొదటిపేజీ తరువాయి...** ముఖ్యంగా శానిటేషన్ వర్కర్స్ కు ప్రభుత్వం అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ఏడుగురు సభ్యుల తో గ్రూప్ ఏర్పాటు చేసినట్లు ఒక్కొక్క గ్రూప్ కు ఒక లీడర్ ఏర్పాటు చేసినట్లు 3 గ్రూపులకు ఒక ఎస్.ఎఫ్.ఏ ఉంటారని నిర్ణీత వ్యవధిలో వేతనం చెల్లిస్తున్నమన్నారు. ఉదయం 5 నుండి 6 గంటల వరకు హాజరు కావడానికి సమయం ఇచ్చినట్లు తెలిపారు. ప్రమాదవశాత్తు కార్మికులు చనిపోతే 8 లక్షల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ వేంకటేశన్ మాట్లాడుతూ ... మీ కోసం మీ సమస్యల పరిష్కారానికి వచ్చినట్లు ఆయన అన్నారు. చైర్మెన్ కార్మికుల తో ఈ.ఎస్.ఐ నంబర్ తెలుసా అని అడిగారు. కొందరు లేదని చెప్పడంతో కమిషనర్ మాట్లాడుతూ... కార్మికుల ఐ.డి కార్డులోనే నెంబర్ ఉంటుందని వివరించారు. మీరు ఎవరికైనా లంచం ఇస్తున్నారా అని చైర్మన్ అడుగ గా ఇవ్వడం లేదని కార్మికులు తెలిపారు. ఈ.ఎస్.ఐ కార్డు తో హాస్పిటల్ కు వెళితే ఈ.ఎస్.ఐ నంబర్ చూపిస్తే ట్రీట్మెంట్ చేస్తారని కమిషనర్ వివరించారు. మెడికల్ క్యాంపు ఎన్ని రోజుల కొకసారి ఏర్పాటు చేస్తున్నారంటూ చైర్మన్ కార్మికులకు అడిగారు గత సంవత్సరం ఏర్పాటు చేసినట్లు కార్మికులు తెలిపారు. బస్తీ దవాఖానల్లో మూడు నెలల కొకసారి క్యాన్సర్ పై ప్రతి సర్కిల్ లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ వివరించారు. ఇప్పటి వరకు 5 వేల మందికి చెక్ అప్ చేసినట్లు కమిషనర్ వివరించారు. ఈ ఎస్ ఐ నంబర్ తెలియ జేస్తూ కార్మికుల ఫోన్ నెంబర్ కు పంపాలని చైర్మన్ కమిషనర్ ను కోరగా రెండు రోజుల్లో మెసేజ్ పంపించడం జరుగుతుంది అని కమిషనర్ తెలిపారు. నెలకు ఎన్ని రోజులు పనిచేస్తున్నారని చైర్మన్ అడుగు గా 24 నుండి 26 రోజులు పని చేస్తున్నామని కార్మికులు తెలిపారు. కార్మికుల కు యూనిఫాం ఇస్తున్నారా అని అడిగారు. సంవత్సరానికి ఒక బ్యాగ్ కిట్ లో రెయిన్ కోర్టు, సబ్బు లు, మాస్కులు, బ్లౌస్ లు బ్యాగ్ కిట్ లో ఇస్తున్నరని కార్మికులు చైర్మన్ కు తెలిపారు. లీడర్లు గాని ఎస్.ఎఫ్.ఏ లు గాని లైంగిక వేధింపులకు గురి చేస్తే ఎవ్వరికీ తెలియజేస్తారు అని, అధికారులు తెలుసా అని చైర్మన్ అడిగారు. కార్మికులు లైంగిక వేధింపులు ఏమి లేవని, అలాంటి సంఘటనలు జరిగితే సర్కిల్ సహాయ హెల్త్ అధికారికి తెలియజేయడం జరుగుతుందని కార్మికులు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... హెడ్ ఆఫీస్ లో మహిళా అధికారులు కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళ కు అవగాహన కోసం నోటీసు బోర్డు ల పై మొబైల్, ఫోన్ నెంబర్ లు ఏర్పాటు చేయాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు. చదువుకున్న వారికి ఎస్.ఎఫ్.ఏ, లేదా ఆఫీస్ డ్యూటీ ఇవ్వాలని కోరారు. అంతే కాకుండా కార్మికులు చాలా దూరం నుండి వస్తున్నామని, ఉదయం 6 గంటల వరకు రాని పక్షంలో గైర్హాజరు వేస్తున్నారని, అందుకు కార్మికులకు వేతనాలు కూడా ఎక్కువ రావడం లేదని చైర్మన్ కు వివరించారు. కార్మికులకు అవసరం అయినప్పుడు ప్రైవేట్ లోన్లు ఎక్కువ వడ్డీ తో తీసుకుంటున్నారని, తక్కువ వడ్డీతో కార్మికులకు రుణాలు ఇప్పించాలని కోరారు. సఫాయి కర్మచారి అసోసియేషన్ ప్రతినిధులు బి.ఓ.టి టాయిలెట్ శుభ్రత కాంట్రాక్ట్ ఇవ్వడం లేదని అంతేకాకుండా సులభ్ కాంట్రాక్ట్ కూడా ఇవ్వాలని, అట్టి కాంట్రాక్ట్ రీ–కాల్ చేసి మేత కానీ కార్మికులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని చైర్మన్ ను కోరారు. అంతేకాకుండా జాతీయ మేతకాని వాల్మీకి స్మశాన వాటిక నిర్మాణానికి 79 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో కమిషనర్ రోనాల్డ్ రోస్, అడిషనల్ కమిషనర్లు ఉపేందర్ రెడ్డి, సరోజ, జోనల్ కమిషనర్లు వెంకటేష్ దోత్రె, అభిలాష అభినవ్, వెంకన్న, రవి కిరణ్, సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, డాక్టర్ రాంబాబు, ఎస్.బి.ఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.. అంతకు ముందు చైర్మెన్ కు కమిషనర్ స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందజేశారు ఈ సందర్భంగా చైర్మెన్ పోలీస్ వందనం స్వీకరించారు.

# మహంకాళి ఆలయంలో కెసిఆర్ ఆయుష్షు కోసం హెూమం



సనత్‌నగర్, మేజర్‌న్యూస్:

తెలంగాణ ఉద్యమ సారథి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో శనివారం నిర్వహించిన ఆయుష్షు హోమం, ప్రత్యేక పూజలలో మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలోనే నిర్వహించిన ఆయుష్షు హోమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా తెలుగు సభలు..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న తెలుగు సాహిత్య మహాసభ విజయవంతంగా సాగాయి

ఆచార్య సి. కాశీం సంచాలకులుగా ఉన్న ఈ మహాసభ లో మొదట నవలా సమావేశం జరిగింది. దీంట్లో అంపశయ్య నవీన్, అల్లం రాజయ్య, బండి నారాయణస్వామి, కాసుల ప్రతాపరెడ్డి, పెద్దింటి అశోక్ కుమార్, కోట్ల హనుమంతరావు వక్తలుగా పాల్గొన్నారు. నవలా వస్తు ఎంపిక, దాన్ని నిర్మించే బాధ్యత రచయితకు సంపూర్ణంగా ఉండాలనిప్రముఖ నవలా రచయిత బండి నారాయణస్వామి అన్నారు. ఆయన తాను రాసిన నవలా వస్తువుకు రాయలసీమ నేపథ్యం ఎట్లా దోహదపడిందో వివరించారు. నవలా రచనలో పాత్రలు నిర్మించుకునే విధానం గురించి ప్రముఖ నవల రచయిత పెద్దింటి అశోక్ కుమార్ మాట్లాడారు. నవలా రచనలో పాత్రల పరికల్పన అనే అంశంపై ఆయన మాట్లాడుతూ పాత్రలు ఎంపిక చేసుకున్న తర్వాత ఆ పాత్ర ఉండాల్సిన లక్షణాలని, స్వభావాల్ని ముందుగా రచయిత నిర్దేశించుకోవాలన్నారు. తర్వాత ఆయా స్వభావాలను, లక్షణాలను పాత్రలు తీసుకొచ్చేటప్పుడు దానికి తగ్గట్టు సన్నివేశాలని, ఆ సన్నివేశాలను పండించడానికి తగినంత భాషను రచయిత సమకూర్చుకోవాల్సి ఉంటుంది అప్పుడే ఆ పాత్ర పది కాలాలపాటు నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. వర్తమానం నాటకరంగంపై ప్రొఫెసర్ కోట్ల హనుమంతరావు మాట్లాడారు. ఔత్సాహిక నాటక రంగమే తెలుగు నాటక రంగాన్ని బతికిస్తుంది అన్నారు. నాటక పరిషత్తుల వల్ల 'నాటక పట్లు' అనే సంప్రదాయాన్ని అనుసరించడం వల్ల పరిషత్తు వేసే నాటకాలు ప్రజలకి చేరుగాలేకపోయాయి అని ఆయన అన్నారు. స్థల,కాలాల నేపథ్యం నుంచి సాహిత్యాన్ని అధ్యయనం చేయాల్సి ఉంటుందని అల్లం రాజయ్య అన్నారు. ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాల మధ్య ఉన్న ఘర్షణ నవలా సాహిత్యంలోని వస్తువు వైవిధ్యానికి కారణమని ఆయన చెప్పారు. మొదటి తెలుగు నవల కంబుకందరచరిత్ర అని ఆయన అన్నారు. తెలంగాణలో ఈ పదేళ్ల కాలంలో వచ్చిన తెలంగాణ నవల నిరాశపరిచేటట్టుగా ఉందని దశాబ్ది తెలంగాణ నవల అనే అంశంపై మాట్లాడిన కాసుల ప్రతాపరెడ్డి అభిప్రాయపడ్డారు. దళిత జీవిత కోణంలోంచి వెలువడినంతగా మధ్యతరగతి జీవితాన్ని చిత్రించే నవలలు ఈ పదేళ్ల కాలంలో రాలేదని ఆయన అన్నారు.

నా ఉస్మానియా జీవితమే నా అంపశయ్య నవలకు నేపథ్యాన్ని, ప్రేరణను అందించిందని ప్రముఖ నవలా రచయిత అంపశయ్య నవీన్ అభిప్రాయపడ్డారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నవలల్ని అధ్యయనం చేయాల్సిన బాధ్యతను ఆయన గుర్తు చేశారు. వ్యక్తిగతంగా ఎవరికి వారు సంస్కరించుకోవడం కోసం రచనలు చేయాలని చలం చెప్పిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. సాహిత్య అధ్యయనం కొరవడం వల్ల సమాజంలో నేర ప్రవృత్తి పెరిగిపోయిందని ఆయన అన్నారు. సమకాలీన జీవితాన్ని ప్రతిబింబించని ఏ వచన రచన అయినా దాన్ని నవలగా అంగీకరించలేమని అభిప్రాయాన్ని బలంగా వ్యక్తం చేశారు.

భోజనానంతరం జరిగిన విమర్శా దర్శనం అనే సెషన్లో విమర్శతో నా ప్రయాణం అనే అంశంపై ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే గారు ప్రసంగించారు. 1976లో మొదలైన తన సాహిత్య విమర్శ ప్రస్థానాన్ని ఆమె శ్రోతల ముందు ఉంచారు. సమాజంలో వచ్చిన పరిణామాల్ని అర్థం చేసుకుంటూ దానికి కావలసిన విమర్శా పరికరాన్ని క్రమంగా మార్చుకోని ఏ విమర్శకుడైనా ఎక్కువకాలం విమర్శ రంగంలో నిలబడలేదని ఆమె అభిప్రాయపడ్డారు.

సాహిత్య విమర్శ పరికరాలు అనే అంశంపై కోయి కోటేశ్వరరావు గారు మాట్లాడుతూ, అలంకార శాస్త్ర ఔన్నత్యాన్ని, ప్రాధాన్యాన్ని గుర్తిస్తూనే దాని పరిమితుల్ని కూడా గమనించాలని చెప్పిన వల్లంపాటి అభిప్రాయాన్ని ఒక విమర్శ పరికరంగా చూడాలని అన్నారు. ఏది తెలంగాణ సాహిత్య విమర్శ అవుతుంది? ఎవరు రాసింది తెలంగాణ సాహిత్య విమర్శ అవుతుంది అనే ప్రశ్నలతో తన ప్రసంగాన్ని ప్రారంభించారు డాక్టర్ లక్ష్మణ చక్రవర్తి. ఈయన దశాబ్ది తెలంగాణ సాహిత్య విమర్శ అనే అంశంపై ప్రసంగిస్తూ, గతంలో వ్యక్తులు, ప్రైవేట్ సంస్థలు చేసిన సాహిత్య విమర్శను తెలంగాణ వచ్చిన తర్వాత ప్రభుత్వ సంస్థలే సాహితీ విమర్శను పుస్తకాలుగా ముద్రించిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు.

సాహిత్య శిల్పం పై జరిగిన పానెల్ డిస్కషన్ లో విస్తృతమైన చర్చ జరిగింది. కె.ఎన్ మల్లీశ్వరి సభా అధ్యక్షత వహించన ఈ డిస్కషన్లో ఆచార్య వెలుదండ నిత్యానందరావు, ఎస్వీ సత్యనారాయణ ,గోగు శ్యామల పాల్గొన్నారు.

సాయంత్రం 6 గంటలకు ఆర్ట్స్ కళాశాల వేదికగా కవితాపొద్దు జరిగింది. దీంట్లో 20 మంది కవులు, గాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ మహాసభల కన్వీనర్ ప్రొఫెసర్ కాసిం మాట్లాడుతూ, ఈ కవిగాయక సభ వేలాది మంది విద్యార్థుల సమక్షంలో జరగడం ఒక కొత్త సంప్రదాయానికి తెలుగు శాఖ వేదికగా మారిందని అన్నారు.

## నేరాల నియంత్రణకు

# సీసీ కెమెరాలు తప్పనిసరి

**మొదటిపేజీ తరువాయి...** నేరాలను నియంత్రిండంతో పాటు, ప్రశాంత వాతావరణానికి సీసీ కెమెరాలు ప్రధాన కారణమని, వాటి ఏర్పాటుకు కాలనీ వాసులు ముందుకు రావాలని,ఎలాంటి దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలు జరిగినా వెంటనే సీసీ కెమెరాల ద్వారా సులువుగా తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఇక్బాల్ ,పత్రిక నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ సుధాకర్, అడ్వైజర్ చంద్రకాంత్ రావు, సెక్రటరీ నాగేశ్వర్ రావు, రవి కుమార్, నారాయణ,పద్మజ, కృష్ణ రెడ్డి,నాగిరెడ్డి,రమేష్ రెడ్డి,రామ కోటయ్య, శ్రీనివాసరాజు, రామకృష్ణ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.పి.లో పనిచేసే తెలంగాణ ఉద్యోగులను సొంత రాష్ట్రానికి తీసుకురావాలి : రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేసే తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగులను తెలంగాణ రాష్ట్రంకు తీసుకురావాలని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నాంపల్లి గృహకల్పలోని సంఘం కేంద్ర కార్యాలయంలో సంఘం నగర శాఖ అధ్యక్షులు పి. లక్ష్మణ్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా విచ్చేసి,పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో నాల్గవ తరగతి ఉద్యోగులు ఎంతో కీలక పాత్రను పోషించారని,తమ ఉద్యోగుల సేవలను గతంలోని రాష్ట్ర ప్రభుత్వం పెద్దగా పట్టించుకోకపోవడంవల్లనే, తెలంగాణ రాష్ట్రానికి చెందిన కొంత మంది నాల్గవ తరగతి ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే విధులు నిర్వహిస్తూ పడరాని పాట్లు పడుతూ బ్రతుకు జీవనాన్ని కొనసాగిస్తున్నారని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. తమ సంఘం తరపున ఏ.పి.లో విధులు నిర్వహిస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులను తెలంగాణ రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు తమవంతు పూర్తిగా కృషి చేస్తున్నట్లు వారు చెప్పారు. ఏ.పి.లో పనిచేస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులపట్ల కొత్తగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డిగారైన నాల్గవ తరగతి ఉద్యోగులపట్ల తగిన జాలి చూయించి,వారికి అండగా నిలిచి, ఏ.పి. రాష్ట్రంలో నాల్గవ తరగతి ఉద్యోగులు ఏదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, వారిని తిరిగి తెలంగాణ రాష్ట్రానికి రప్పించేందుకు నూతన రాష్ట్ర ప్రభుత్వం తగిన చొరవ తీసుకోవాలని వారు కోరారు. తమ సంఘం ప్రతినిధుల బృందంకల్సి త్వరగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారిని కల్సి,ఆంధ్రలో విధులు నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యోగులు ఏదుర్కొంటున్న సమస్యల గురించి వివరిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి కె. ధన్‌రాజ్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి. శ్రీనివాస్‌తోపాటు నగర శాఖ అధ్యక్షులు పి. లక్ష్మణ్‌రావు,నగర కార్యదర్శి ఎం.డి. హాథిక్ పాషతోపాటు పలువురు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## దారుస్సలామ్‌లో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన బహదూర్‌పురా ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃదారుస్సలామ్‌లోని మజ్లీస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం ఉదయం బహదూర్‌పురా మండల తహసిల్దార్ చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో బహదూర్‌పురా ఏమ్మెల్యే మహ్మద్ ముబీన్ చేతులమీదుగా లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్దార్ సందీప్‌కుమార్,స్పెషల్ ఆర్.ఐ. సక్కు,జూనియర్ అసిస్టెంట్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం ఆదాయ ధ్రువ పత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృాఎద్ధి బాటలో నడిపించేందుకు కృాఎషి చేయాలని, మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రజలకు అందుబాటులో ఉండాలని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ కోరారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మ దుండిగల్ మండల తహశీల్దార్ గా నూతనంగ బాధ్యతలు చేపట్టిన సయ్యద్ అబ్దుల్ మతిన్ ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, గోపాల్ రెడ్డి, ఆనంద్ కుమార్, నర్సింఘం భారత్, 27వ వార్డు ప్రెసిడెంట్ అమర్ సింఘ్ నాయక్, నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ గుర్తింపు లేకుండా అక్రమంగా నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

## గుర్తింపు లేని పాఠశాలల జాబితాను విద్యాశాఖ అధికారులు విడుదల చేయాలి : ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):విద్యాశాఖ గుర్తింపు, అనుమతులు లేకుండా అక్రమంగా నడుస్తూ,2024 విద్య సంవత్సరానికి ముందుగానే అడ్మిషన్లు చేపడుతున్న హబ్సిగూడ స్ట్రీట్ నెం 8 లో గల శ్రీ చైతన్య పాఠశాలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు డిమాండ్ చేశారు. ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శ్రీ చైతన్య పాఠశాల వద్ద ధర్నా నిర్వహించగా, ఉప్పల్ మండల విద్యాశాకాధికారి శశిధర్ పాఠశాలను పర్యవేక్షణ చేసి తరగతులు, అడ్మిషన్లు జరుగుతున్న గదులను సీజ్ చేసి, పాఠశాల ప్రిన్సిపాల్ కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్★ లు సంయుక్తంగా మాట్లాడుతూ... ధనార్జనే ధ్యేయంగా కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఏర్పాటు చేసి, నిబంధనలను భేకాతరు చేస్తూ తరగతులు నిర్వహిస్తున్నారని ధ్వజమెత్తారు. ఒకవైపు ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేస్తున్నామని చెబుతూ, కార్పొరేట్ పాఠశాలల ఆగడాలను అరికట్టడంలో విద్యాశాఖ అధికారులు విఫలం చెందారని వారు ఆరోపించారు. ఈ శ్రీచైతన్య పాఠశాల 2023 విద్యాసంవత్సరం లో ప్రారంభమైతే నేటికీ పూర్తి స్థాయి అనుమతులు లేకుండా 8,9,10 తరగతుల ను నిర్వహిస్తూ ధన దాహానికి విద్యార్థులను వారి తల్లిదండ్రులను దగా చేస్తూ మోసం చేస్తున్నారని విమర్శించారు.అకర్షణీయమైన విద్యాశాఖ గుర్తింపు లేని సీవో, కో స్పార్క్, టెక్నో వంటి కోర్సుల ప్రవేశపెట్టి లక్షలాది రూపాయలు ఫీజుల రూపంలో వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు.తక్షణమే విద్యాశాఖ అధికారులు మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న గుర్తింపు లేని పాఠశాలల జాబితాను విడుదల చేసి, తల్లిదండ్రులలో చైతన్యం తేవాలని వారు సూచించారు. అదే విధముగా గతంలో మండళాధికారి ఈ పాఠశాల తరగతి ని సీజ్ చేస్తే,అక్రమంగా ఆ తాళాన్ని పగులగొట్టి తరగతులు నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ నిరుద్యోగ జాక్ రాష్ట్ర అధ్యక్షుడు భీమ్ రావు నాయక్, ఏ ఐ వై ఎఫ్ నేతలు అజీమ్ పాషా,కార్తీక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.ఉప్పల్ మండల విద్యాశాకాధికారి శశిధర్ వివరణఈ శ్రీచైతన్య పాఠశాలకు 8,9,10 తరగతులకు అనుమతులు లేవని, గతంలోనే పాఠశాల ప్రిన్సిపాల్ కు నోటీసు ఇచ్చినా యాజమాన్యం యథేచ్ఛగా తరగతులు, అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు తమ నివేదికలో స్పష్టం అయిందని,ఈ పాఠశాలలో 2024 విద్య సంవత్సరానికి విద్యార్థులను తల్లిదండ్రులు చేర్చవద్దని వారు సూచించారు.

# బాల రాముని దర్శనం కోసం అయోధ్యకు ప్రత్యేక రైలు

## ప్రత్యేక రైలుకు ప్రముఖ్‌గా డా. రావినూతుల శశిధర్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅయోధ్యలో జనవరి 22న శ్రీ బాలరాముని ప్రాణ ప్రతిష్ట జరిగిన తర్వాత దేశంలో ఉన్న హిందూ బంధువులందరు ఎప్పుడెప్పుడు ఆ బాల రాముని దర్శ భాగ్యం చే సుకుంటామన్న తరుణం ఆసన్నమైన వేళ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, విశ్వ హిందూ పరిషత్, వివిధ హిందూ ధార్మిక సంస్థలకు సంబందించిన కార్యకర్తల కోసం అయోధ్యకు ప్రత్యక్షంగా రైలును ఏర్పాటు చేసినట్లు విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పండరినాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ఈనెల 18వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి అయోధ్యకు బయలుదేరుతున్న రైలుకు విశ్వ హిందూ పరిషత్‌కు సంబందించిన రాష్ట్ర స్థాయి నాయకులు జెండా ఊపి రైలును ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల నుంచి కార్యకర్తలు ఈ రైలులో అయోధ్యకు చేరుకుంటారన్నారు. ఈ ప్రత్యేక రైలుకు ప్రముఖ్‌గా విశ్వ హిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర సహ కార్యదర్శి డా. రావినూతుల శశిధర్ వ్యవహరిస్తారని మరిన్ని వివరాలకు 93907 66688 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఈ సందర్భంగా పండరినాద్ వివరించారు.

# ముత్యాల నగరం హైదరాబాద్‌లో యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ గ్రాండ్ ఓపెనింగ్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: హెయిర్ రిస్టోరేషన్ రంగంలో ట్రైల్‌బ్లేజర్ అయిన యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్, హైదరాబాదులోని ఉన్నత ప్రాంతంలో తన సరికొత్త క్లినిక్‌ని గ్రాండ్‌గా ప్రారంభించినట్లు సగర్వంగా ప్రకటించింది. వ్యూహాత్మకంగా మహతి టవర్స్, నోవోటెల్ హోటల్ రోడ్, ఇజ్జత్‌నగర్, శిల్పా హిల్స్ 2వ అంతస్తులో ఉన్న ఈ అత్యాధునిక సౌకర్యం నగరం నడిబొడ్డుకు ప్రపంచ స్థాయి హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ సేవలను అందిస్తుంది.హైదరాబాద్ క్లినిక్ ప్రారంభోత్సవం యూజెనిక్స్ తన పరిధిని విస్తరించడంలో మరియు విభిన్న జనాభాలో వ్యక్తులకు అందుబాటులో ఉండేలా అధునాతన జుట్టు వునరుద్ధరణ పరిష్కారాలను రూపొందించడంలో నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ప్రతిష్టాత్మకమైన మార్కెట్‌లో క్లినిక్ యొక్క ప్రధాన ప్రదేశం హైదరాబాద్ మరియు దాని పరిసర ప్రాంతాలలోని వివేకం గల ఖాతాదారులకు సేవ చేయడంలో దాని అంకితభావాన్ని నొక్కి చెబుతుంది.డాక్టర్ ప్రదీప్ సేథీ మరియు డాక్టర్ అరికా బన్సాల్‌ల గౌరవప్రదమైన ద్వయం నేతృాఎత్వంలో, యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ డైరెక్ట్ హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ మరియు అత్యాధునిక శస్త్రచికిత్సా పద్ధతులలో దాని నైపుణ్యానికి ప్రసిద్ధి చెందింది. 26 సంవత్సరాలకు పైగా అనుభవంతో, డాక్టర్ సేథి మరియు డాక్టర్ బన్సాల్ జుట్టు వునరుద్ధరణకు వినూత్నమైన విధానం మరియు రోగి సంతృాఎప్తి పట్ల అచంచలమైన నిబద్ధతతో అంతర్జాతీయ ప్రశంసలు పొందారు.యుజెనిక్స్ యొక్క ప్రపంచ స్థాయి హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ సేవలను హైదరాబాద్‌లోని శక్తివంతమైన నగరానికి తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము అని డాక్టర్ ప్రదీప్ సేథీ అన్నారు. వ్యక్తిగతీకరించిన మరియు ప్రభావవంతమైన జుట్టు వునరుద్ధరణ పరిష్కారాలను అందించడం ద్వారా వ్యక్తులకు విశ్వాసం మరియు స్వీయ-భరోసాని కల్పించడం మా లక్ష్యం.హైదరాబాద్ క్లినిక్ గ్రాండ్ ఓపెనింగ్‌లో మహమ్మద్ షమీ, బోనీ కపూర్, మహ్మద్ అజారుద్దీన్, ఎస్. శ్రీశాంత్, అలెగ్జాండ్రా టేలర్ జుబిన్ నౌటియాల్‌లతో పాటు పింకీ రెడ్డితో సహా క్రీడలు మరియు బాలీవుడ్‌కు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. జుట్టు వునరుద్ధరణ సేవలకు ప్రాధాన్యతనిచ్చే ఎంపికగా యూజెనిక్స్ స్థితిని ధృాఎవీకరిస్తుంది. విలాస వంతమైన పరిసరాల మధ్య నెలకొని ఉన్న మహతి టవర్స్ లో కొత్త యూజెనిక్స్ క్లినిక్ అత్యాధునిక సౌకర్యాలను కలిగి ఉంది మరియు అసాధారణమైన ఫలితాలను అందించడానికి అంకితమైన అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణుల బృాఎందాన్ని కలిగి ఉంది. నోవటెల్ హోటల్ కి సమీపంలో ఉన్న క్లినిక్ యొక్క వ్యూహాత్మక ప్రదేశం పరి వర్తనాత్మక జుట్టు వునరుద్ధరణ చికిత్సలను కోరుకునే ఖాతా దారులకు సౌలభ్యం మరియు




ప్రాప్యతను నిర్ధారిస్తుంది.యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ తన హైదరాబాద్ క్లినిక్‌లో హైపర్‌బారిక్ ఆక్సిజన్ థెరపీ ని పరిచయం చేస్తోంది. యూజెనిక్స్ క్లినిక్‌లలో ప్రత్యేకంగా అందించే ఈ వినూత్న చికిత్స, హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ తర్వాత వేగవంతమైన వైద్యం మరియు మెరుగైన అంటుకట్టుట మనుగడకు హామీ ఇస్తుంది, జుట్టు వునరుద్ధరణ అనుభవాన్ని విప్లవాత్మకంగా మారుస్తుంది.హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ రంగంలో అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పడానికి మేము కట్టుబడి ఉన్నాము అని డాక్టర్ అరికా బన్సల్ వ్యాఖ్యానించారు. మా హైదరాబాద్ క్లినిక్ ప్రారంభంతో, మేము మా క్లయింట్‌ల కోసం సహజంగా కనిపించే జుట్టు వునరుద్ధరణ ప్రయాణాన్ని వునర్నిర్వచించడం మరియు, దీర్ఘకాలిక ఫలితాలను సాధించడంలో వారికి సహాయపడాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. అని పేర్కొన్నారు.

# మహిళలకు ఖార్డు స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయం : ఎమ్మెల్సీ నవీన్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్: కూకట్ పల్లి డివిజన్లోని ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఏవీబీపురంలోని కార్డ్ స్వచ్ఛంద సంస్థ వారు మహిళలకు నిర్వహించిన మహిళల కుట్టు మిషన్ల ట్రైనింగ్ ధ్రువీకరణ పత్రాలు కుట్టుమిషన్లు అందించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు కార్డు స్వచ్ఛంద సంస్థ వారు మహిళలు ఆర్థికంగా ఉన్నతి సాధించాలన్న ఉద్దేశంతో వారికి ఈ విధంగా తోడ్పాటును అందిస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్డు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సుమన్ , కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంతోష్, జనరల్ సెక్రెటరీ ప్రభాకర్. బొట్టు విష్ణు, దారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆడబిడ్డ వివాహానికి డోకూరి ఆర్థిక సాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17) : మండల పరిదిలోని దేవుని పడకల్ గ్రామంలో పేదింటి ఆడబిడ్డ వివాహానికి తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి దంపతులు, గ్రామ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం ఆర్థిక సహాయం చేశారు. దేవునిపడకల్ గ్రామానికి చెందిన రాజమోని యాదయ్య తన కూతురు మహేశ్వరి వివాహానికి ఆర్థిక సహాయం చేయవలసిందిగా మాజీ సర్పంచ్ శ్రీశైలంను కోరగా స్పందించిన శ్రీశైలం మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా ప్రభాకర్ రెడ్డి దంపతులు ఆడకూతురు వివాహానికి తమ వంతు సహకారంగా 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించగా మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం 5వేల రూపాయలు అందజేశారు.



కాప్రా,మేజర్ న్యూస్ : భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70 వ జన్మదిన సందర్భంగా శనివారం డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాధిక చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండారి నీలం రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సింగరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, సీనియర్ నాయకులు షేర్ మణెమ్మ, బేతాళ బాలరాజు, మహిళా అధ్యక్షురాలు శిరీష రెడ్డి, రహీమ్ , రమాదేవి, దుర్గా , సత్తమ్మ , సింగారవు రాజు, లక్ష్మీనారాయణ , మురళి పంతులు, రమేష్ చారి, మాట్ల గిరి, యాకయ్య, గడ్డం శీను , నరసింహ, సింగం రాజు, నారా జనార్ధన్, సింగారవు రాజు, మనెమ్మ, ప్రమోద్, రాజిరెడ్డి, ఆండ్రూస్, రవి, రాజు, సత్యనారాయణ గౌడ్, రామ్ రెడ్డి , నరసింహ , కరుణాకర్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ పుడమిపై కేసీఆర్ ఆకుపచ్చని సంతకం : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్





నిజాంపేట్ మేజర్ న్యూస్ :భావితరాల సంక్షేమం కోసం ముందే ఆలోచించే క్రమంలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మానవాళికి పొంచి ఉన్న ముప్పును గ్రహించి, భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు రూపొందిస్తూ, తెలంగాణ పుడమిపై కేసీఆర్ ఆకుపచ్చని సంతకం చేసారని తెలంగాణలో శక్తి మేరకు చెట్లు నాటడం, పరిరక్షించే కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో సాగించేలా చర్యలు తీసుకున్నారని, ఆకుపచ్చని ఆవరణ కోసం పసిడి పచ్చని రాష్ట్రం కోసం, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. శనివారం బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ బాపు కే చంద్ర శేఖర్ రావు 70వ పుట్టినరోజు రోజు సందర్భంగా 2వ డివిజన్ ఝాన్సీ లక్ష్మి భాయి పార్క్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, స్థానిక కార్పొరేటర్ చిట్ల దివాకర్, స్థానిక కాలనీ వాసులతో కలిసి 2000 మొక్కలు నాటి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుమార్ రెడ్డి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, 2వ డివిజన్ ప్రెసిడెంట్ భాస్కర చారీ, డివిజన్ మహిళా ప్రసిడెంట్ పద్మ, నాయకులు తిరుపతి, ప్రతాప్, శరత్ రెడ్డి, శ్రీనివాస్. డి, మధుకర్ రెడ్డి, సందీప్, వర్మ, వేణు, గణపతి, శివ,టీవిటీ, జితేందర్ రెడ్డి, విజయ్ రెడ్డి, శ్రీనివాస్ .వి, సునిల్, వెంకటరెడ్డి, సాయి సుబ్బారావు, మహేష్, భరత్, కిషోర్, రాంపుల్లా రెడ్డి, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుక



అల్వాల్ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ జన్మదిన వేడుకలను శనివారం బీఆర్ఎస్ నాయకులు అల్వాల్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన వేడు కను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్ ఢిల్లీ పరమేష్,సతీష్, సయ్యద్ మోసిన్, వివిన్ రాజు, సరిత, రమేష్, సత్యనారా యణ, సందీప్, బాలరా జు, లక్ష్మణ్ యాదవ్, తిరుపతిరావు, ప్రభాకర్, సులోచన, వర్ష తదితరు లు పాల్గొన్నారు.

## ఆనందరావునగర్‌లో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి పర్యటన



అల్వాల్ మేజర్ న్యూస్: అల్వాల్ డివిజన్ పరిధిలోని ఆనందరావు నగర్ లో శనివారం స్థానికకార్పొరేటర్ శాంతి శ్రీని వాస్‌రెడ్డి, అల్వాల్‌డీసీ శ్రీనివాస్‌రెడ్డి,వివిధ విభాగాల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, స్థానికులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చెరువు కాలుష్యం, సీవరేజ్ లైన్ ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను స్థానికులు, కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు.స్థానికులు తమకు విన్నవించిన సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఈ సంద ర్భంగా కార్పొరేటర్ హామీ నిచ్చారు. ఈ కార్యక్రమం లో డీఈ రంజిత్, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ మేనేజర్ మల్లికార్జున్, రామారావు, కాలనీ వాసులు వీఎన్ రాజు, అంజయ్య, సందీప్, సింధు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏసిపి కాశిరెడ్డికి భుజంగరెడ్డి శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్ న్యూస్: వనస్థలిపురం నూతన ఎసిపిగా బాధ్యతలు స్వీకరించిన పల్లె కాశిరెడ్డిని గ్రేటర్ హైదరాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సంరెడ్డి భుజంగరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి బధ్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణ కోసం ఎసిపి కాశిరెడ్డి నిరంతరం కృషి చేస్తారని ఈ సందర్భంగా భుజంగరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి : కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఆక్రమణలకు గురవు తున్న ప్రభుత్వ భూములను కాపా డేందుకు తగిన చర్యలు తీసుకోవాలని శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ను కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ జగదీశ్వర్ గౌడ్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి అందిస్తున్న ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, సంబంధిత అధికారులకు చేపట్టే అభివృద్ధి పనులపై పక్కా ప్రణాళికలు సిద్ధం చేసే విధంగా ఆదేశించాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడే విధంగా తగు చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేసిన వారిపై చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ కు వినతిపత్రం అందజేశారు.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం : శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ :ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని, చేపట్టిన అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీలోని డి.పోచంపల్లి 7వార్డులోనీ మల్లన్న స్వామి ఆలయ అవరణలో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మారావు, స్థానిక కౌన్సిలర్ ముడిమెల రాము గౌడ్ తో కలిసి దుందిగల్ పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. అనంతరం మల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మహేందర్ యాదవ్, రమా దేవి, సాయి యాదవ్, అనంత స్వామి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కోల్తూర్ మల్లేష్, బిసి శాఖ అధ్యక్షులు రాజా శేఖర్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ వెంకటేష్, యూత్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, నాయకులు ఆనబోయిన సత్యనారాయణ, కొల వెరేశ్, సదానందం, యాదగిరి, బాల కృష్ణ, శ్రీధర్, రాజు, స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం

**కోలన్ హనుమంత్ రెడ్డి**



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి మంచి ఫలితాలు సాధించి, కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి సహకారంతో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో 130 డివిజన్ సుభాష్ నగర్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు డివిజన్ అధ్యక్షుడు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా హరి కిరణ్ ఆకుల, ప్రధాన కార్యదర్శిగా ద్వారంపూడి నాగిరెడ్డి, కోశాధికారిగా బి విజయభాస్కర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు గా ఎస్ చందు, ఓ వినోద్ కుమార్, పి రవీందర్ రెడ్డి, ఎండి యూసుఫ్, కదం రాహుల్, డి నాగేశ్వర్ రెడ్డి, సెక్రటరీలుగా సిహెచ్ గ్యాస్ ఫర్, కొమరయ్య, ఎండి యూసఫ్, ఏ శేఖర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీలుగా జి అనిత, ఫజియా, జి బాలాజీ గౌడ్, స్వాతి, టి లక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా అంజిరెడ్డి, ఎన్ జగదీష్, ఎస్డి అఫ్సర్, కే శ్రీనివాస్, సంతోషి, బి రవి ఎన్నికయ్యారు.

## చత్రపతి శివాజీ శోభాయాత్రను విజయవంతం చేయండి : సిడి చవాన్




అంబర్‌పేట్,మేజర్ న్యూస్ :ఈనెల 19న ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శోభా యాత్ర నిర్వహిస్తున్నట్లు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ చైర్మన్ సిడి చవాన్ తెలిపారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 19 తేదీన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ నుండి రాంనగర్, ముషీరాబాద్, కవాడిగూడ, ట్యాంక్ బండ్, సెక్రటేరియట్, ఖైరతాబాద్, సోమాజిగూడ పంజాగుట్ట, అమీర్పేట, ఎర్రగడ్డ మీదుగా సనత్‌నగర్ వరకు భారీ శోభాయాత్ర ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శోభ యాత్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ,రాజ్యసభ సభ్యుడు డా. లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే రామచంద్రరెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ శోభ యాత్రలో శివాజీ భక్తులు, హిందు బంధువులు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సభ్యులు బాలకృష్ణ, దిలీప్ గానాటే , రమేష్, అనంతల్క్ష్మి, సంగమేశ్వర్, సునీల్, బాబా పాండురంగ, ఉమా చవాన్ పాల్గొన్నారు.

# పదేళ్ల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారు

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ 70వ పుట్టినరోజు సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కూకట్ పల్లిలోని ప్రశాంత్ నగర్ లో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తన ప్రాణాలు సైతం అడ్డుపెట్టి తెలంగాణ రాష్ట్రం సాధించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు. కెసిఆర్ లేకుంటే నేడు తెలంగాణ రాష్ట్రం సాధ్యమయ్యేది కాదని అన్నారు. అంతేకాకుండా కేవలం పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కూడా కేసీఆర్కే చెల్లుతుందని అన్నారు. నా తెలంగాణ కోటి ఎకరాల మాగాణి అన్న నినాదంతో ముందుకు వెళుతూ అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి నేడు తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ ఖ్యాతి తీసుకొచ్చిన ఘనత కేవలం కేసీఆర్ దే అని అన్నారు. ఆయన కలకాలం ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## - మాగంటి చేతుల మీదుగా కేక్ కటింగ్ ,అన్నదానం



ఎర్రగడ్డ.. మేజర్ న్యూస్ ..బీఆర్ఎస్ పార్టీ అధినేత రాష్ట్ర తొలి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదినమును పురస్కరించుకొని ఆ పార్టీ నేతలు శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ ఆద్వర్యంలో ఎర్రగడ్డలోని పార్టీ కార్యాలయం వద్ద జరిగిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష్యులు, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ ముఖ్యఅతిధిగా పాల్గొని కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్న అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కళను నెరవేర్చడానికి కేసీఆర్ చేసిన పోరాటం, కృషి రాష్ట్ర ప్రజలు ఎన్నటికి మరచిపోరు, చివరికి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుండి ఉద్యమాన్ని అహింసా మార్గంలో నడిపించి ప్రత్యేక రాష్ట్రం సాధించిన నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష్యులు సంజీవ, నేతలు జావిద్, అజీం, కృష్ణ కుమార్, రసూల్, సర్దార్, యాదగిరి, రాము, శ్రీకాంత్ గౌడ్, దాసి శ్రీకాంత్, బాలకృష్ణ ,నర్సింగ్, తరుణ్, దారాసింగ్, శ్రీను, సాబ్‌సింగ్, రాజు, రూపేష్ , అశోక్, గోపి, విజయ్, మహిళా నాయకులు కళ్యాణి, ప్రవీణ, జులేఖ, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు సహించం

## -కౌశిక్ రెడ్డిని హెచ్చరించిన అఖిల భారత గౌడ సంఘం



సోమాజిగూడ/మేజర్ న్యూస్:బీసీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అఖిల భారత గౌడ సంఘం హెచ్చరించింది. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై పాడి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు చెప్పారు. శనివారం హోటల్ ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో అఖిల భారత గౌడ సంఘం జాతీయ అధ్యక్షులు పీరం శివ నాగేశ్వరరావు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మదన్మోహన్ గౌడ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల లత మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 60 రోజులు కాకముందే బి ఆర్ ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. అధికారులకు దూరమై అహంభావంతో బడుగు బలహీన వర్గాల నేతలను దూషిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగా ఉద్యమంలో పొన్నం కీలకంగా వ్యవహరించిన విషయాన్ని మరిచి విమర్శలు చేస్తారా అంటూ ధోజమెత్తారు. అధికారం కాదు తెలంగాణ ప్రజలే తన ఊపిరి అంటూ రాష్ట్ర అభివృాఎద్ధి కోసం పాటుపడుతున్న బీసీ నేతను విమర్శించే స్థాయి మీద అంటూ నిలదీశారు. భ్రమల నుంచి బయటపడి ప్రజాస్వామ్య విధంగా ఎన్నికైన నేతలను అవమానించడం మానుకోవాలని హితోపలికారు. ఇప్పటికైనా పాడి పద్ధతి మార్చుకోకపోతే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు ఆయన సొంత నియోజకవర్గంలో కూడా తిరగనివ్వమంటూ హెచ్చరించారు.

# పాఠశాలలో నిర్వహించే సైన్స్ ఫెయిర్‌లు విద్యార్థుల నైపుణ్యానికి దోహద పడతాయి

## కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :విద్యార్థులు చిన్ననాటి నుండే విద్యతోపాటు ఆటలలోతమ నైపుణ్యాన్ని కన పరచాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. హస్తినాపురం డివిజన్ అనుపమ నగర్ లోని వేదాద ప్రైవేటు పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారు మరింత ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా ప్రోత్సహించాలని ఆమె సూచించారు. సుమారు 50 రకాల ప్రాజెక్టులను సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించినట్లు కరస్పాండెంట్ సంకల్పు శుక్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ దీపా, సురేష్ పాల్గొన్నారు.



# నందనవనంలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ పుట్టినరోజు వేడుకలను హస్తినాపురం డివిజన్ నందనవనంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు అందోజు సత్యం చారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆందోజు మాట్లాడుతూ ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి రాష్ట్ర ప్రగతిని దేశం నలుమూలలల చాటిన మహనీయుడు కేసీఆర్ అని పొగిడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మానాయక్ శ్రీనివాస్, కర్మన్ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త నారగోని శ్రీనివాస్, మాజీ వార్డ్ కమిటీ సభ్యులు సయ్యద్ పాషా, నాగిరెడ్డి, సెల్వా చారి, నారాయణ చారి,గోపి సింగ్ నాయక్ ,రెడ్డి మాల పెద్ది కృష్ణ, నరేష్ యాదవ్, విష్ణు, సాయి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి ఏసిపి శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి సబ్ డివిజన్ ఏసిపిగా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రావుని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాసరావుకు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంజీవరావు, అనిల్ రెడ్డి, గడ్డమీది రవి సాగర్, నాగ మహేష్, అనిల్ రాజ్, బాబు, అక్సర్ ,రాజు, నరసింహారెడ్డి, నితీష్ గౌడ్ పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసంబ్లీ లో ప్రవేశపెట్టిన కులగణన గురించి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వేర్ రెడ్డి ఆదేశాను సారం కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు శని వారం మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పాలాబి షేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యాక్రమం లో కాంగ్రెస్ నాయకులూ ధనపాల్ రెడ్డి , డివిజన్ ప్రెసిడెంట్ నాగ శేషు ,నాగరాజు ,పత్తి కుమార్ ,రాఘవ రెడ్డి ,మాజీ వార్డ్ మెంబర్ మచ్చ శ్రీకాంత్ గౌడ్,పవన్ ,విట్టల్ నాయక్ ,టిల్లు ,పూర్ణ ,బట్టల శ్రీను ,తోట కూర శ్రీకాంత్ ,సోమనాథ్ ,అలీ ,ప్రదీప్ ,బాషా ,రాజు ,మల్ల రెడ్డి ,మధు ,రిజవాన్ ఖాన్ ,రాకేష్ యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి ఏసిపి గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన శ్రీనివాస రావు ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిలాష్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సందడిగా టిఎస్ఎఫ్ఎ - 2023 తెలుగు షార్ట్ ఫిల్మ్ అవార్డ్స్



మాదాపూర్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ మాదాపూర్ టి-హబ్ లో జరిగిన టిఎస్ఎఫ్ఎ డిజిటల్ అవార్డ్స్ 2023 ను సినిమాటోగ్రఫీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పిజి విందా జ్యోతిష్య నిపుణులు వేణు స్వామితో కలసి శనివారం సాయంత్రం ప్రారంభించారు. జ్యోతి ప్రజల్వ చేసి ఆరభించారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల తరవున యూట్యూబ్ షార్ట్ ఫిల్మ్స్ అవార్డులను ప్రధానం చేయడం తో పాటు టిఎస్ఎఫ్ఎ - 2024 (తెలుగు స్టేట్ ఫిల్మ్ అవార్డ్స్) పోస్టర్ ను కూడా ఆవిష్కరించారు. అనంతరం సినిమాటోగ్రఫీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పిజి విందా మాట్లాడుతూ మీడియా మాధ్యమాలతో పాటు సోషల్ మీడియాకు ఎంతో క్రేజ్ పెరిగిందన్నారు. ఎంటర్టైన్ మెంట్, కామెడీ, టాలెంట్ వంటి వివిధ రంగాల్లో స్టోరీ మేకింగ్ ఇలా..ఎన్నో విషయాల్లో ఇప్పుడు యుట్యూబ్, ఇన్స్టా ప్లాట్ ఫామ్స్ ల్లో నేటి యువత స్టార్స్ గా ఎదగడం తో పాటు..స్వయం ఉపాధి కూడా పొందుతున్నారన్నారు అని అన్నారు అలాగే జ్యోతిష్య నిపుణులు వేణు స్వామి మాట్లాడుతూ ఒక్కోరు ఒక్కో తమదైన శైలిలో యూ ట్యూబ్, ఇన్స్టాలో అభిమానాన్ని చూరగొంటున్న ఈ స్టార్స్ ను మరింత ప్రోత్సాహం అందించేందుకు కళారాజ్ మీడియా ఎంటర్టైన్మెంట్ అధినేత శ్రీనివాస్ మర్రి గారు 6వ ఎడిషన్ అవార్డులను అందించడం అభినందనీయమని అన్నారు. తెలుగు షార్ట్ ఫిల్మ్ అవార్డ్స్, తెలుగు స్టేట్ ఫిల్మ్ అవార్డ్స్ నిర్వహకులు, కళారాజ్ మీడియా ఎంటర్టైన్మెంట్ అధినేత శ్రీనివాస్ మర్రి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ ఉన్నా..నెటీ జన్ల అభిమానానాన్ని చూరగొంటున్న యూ ట్యూబ్, ఇన్స్టా ఇన్ ఫ్లూయెన్సర్లకు వివిధ క్యాటగిరిలో అవార్డులకు ఎంపిక చేశామన్నారు. త్వరలో తెలుగు స్టేట్ ఫిల్మ్ అవార్డ్స్ - 2024 కూడా నిర్వహించనున్నామని తెలిపారు.

## ఘనంగా మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన వెడుకలు



కాప్రా, మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకుని శనివారం మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ ఫేజ్-2లో స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు , మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు కేక్మ కట్రి చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ కేసీఆర్ పుట్టినరోజు పార్టీ శ్రేణులతో కార్యకర్తలతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు, తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో 10వ విద్యార్థి, విద్యార్థినులకు ఎగ్జామ్ ప్యాడ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మధు ముదిరాజ్, వసంతరావు, మల్లేష్, చారి , బాలయ్య గౌడ్, రమేష్, శివాజీ, నర్సింహా, కోటిరెడ్డి, బాల్ నర్సింహా, బోదాసు రవి, నవీన్ గౌడ్, హరినాథ్ రెడ్డి, టిల్లు, నవీన్, నరేష్, నర్సింహా, భషీర్, వెంకన్న, కిషోర్, రాజ్ కుమార్, భూపాల్ రెడ్డి, ఆర్ కె రెడ్డి, అజయ్, కుమార్, జయపాల్, సాయి కుమార్, రామకృాష్ణ, నరేందర్, అనిల్, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు జ్యోతి, భవాని పాల్గొన్నారు.

## గోమాతను రాష్ట్ర మాతగా గుర్తించాలంటూ సంతకాల సేకరణను చేపట్టిన ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు




అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃగో మాతను రాష్ట్ర మాతగా గుర్తించాలంటూ తెలంగాణ బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో శనివారం నారాయణగూడ విఠల్‌వాడిలోని శ్రీహనుమాన్ మందిర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో పలువురు సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు వేయ్యి మంది సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు,నిర్వాహకులు వీరేందర్ అవస్థీ,ఎర్రం శ్రీనివాస్,మనోజ్,రామేశ్వర్ మిశ్రా,పండిత్ రవీందర్ ప్రసాద్ మిశ్రా,పండిత్ ఉపేంద్ర మిశ్రా,భువనేశ్వరి తివారి, కృతి అవస్థీ,ఆనంద్ మిశ్రా, చంచల్ సుగంధ్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠాపన ప్రత్యేక పూజలు



అల్వాల్ మేజర్ న్యూస్: అల్వాల్ సర్కిల్ పరిధిలోని టెంపుల్ అల్వాల్ లో గల బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ధ్వజస్తంభ పునః ప్రతి ష్ఠాపన ప్రత్యేక పూజలు జరిగాయి. గత మూడు రోజులుగా ఆలయంలో ఈ ప్రత్యేక పూజలు కొన సాగుతున్నాయని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సెంచర్ తెలిపారు. మొదటి రోజు స్వామి వారికి అంకురా ర్పణ, హోమం తదితర ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వా హక అధికారి మఠం వీరే శం, ప్రధాన అర్చకుడు విజయసారథి, అర్చ కు డు రఘు పంతులు, వంశీ పంతులు, శ్రీనివాస్ పం తులు,రామచంద్రరావు, భక్తులు పాల్గొన్నారు.

## ఓయూ ఏసీపీని అభినందించిన టీజేఎస్ యువ నేతలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఉస్మానియా యూనివర్సిటీ ఏసీపిగా నియమితులైన జగన్ టీజేఎస్ యువజన విభాగం నాయకులు అభినందించారు. తెలంగాణ ఉద్యమానికి కేంద్రమైన ఉస్మానియా యూనివర్సిటీ ఏసిపి గా నియమితులైన సందర్భంగా ఏసీపి జగన్ కు పూల బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యువ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు సలీమ్ పాష, విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షులు మాసంపల్లి అరుణ్ కుమార్ మరియు యువజన సమితి నాయకులు హరిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసామియాబజార్ కమ్యూనిటీ హాల్ వద్ద పోలీస్ అవుట్ పోస్ట్‌ను ఏర్పాటు చేయాలి : సిటిజన్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ కమిటీ



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః ఇసామి యాబజార్ కమ్యూని టీహాల్ పరిసరాల్లో గత కొంత కాలంగా తరచుగా ద్విచక్రవాహనాల దొంగతనాలు పెరిగిపో తున్నా యని, గత నెలలో,ఫిబ్రవరి నెలలో మూడు ద్విచక్ర వాహనాలను దొంగిలించడం జరిగిందని,ఈ ప్రాంతంలో పోలీస్ ఆవుట్ పోస్టును ఏర్పాటుచేసి,దొంగతనాలను నివారించాలని సిటిజన్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ కమిటీ ఇసామియాబజార్ అధ్యక్షులు దిలీప్ ఘనాటే,ప్రధాన కార్యదర్శి బద్దం సతీష్ గౌడ్‌లు శనివారం ప్రత్యేకంగా సుల్తాన్‌బజార్ డివిజన్ ఏ.సి.పి.నికల్సి వినతిపత్రం అందజేశారు. కమ్యూనిటీహాల్‌వద్ద సి.సి.కెమెరాలతోపాటు పోలీస్ ఆవుట్ పోస్టును ఏర్పాటుచేస్తే,ప్రజల్లోనున్న భయాలను తొలగించేందుకు తగిన వీలు కలుగుతుందన్నారు. రాత్రిపూట,అర్ధరాత్రి వేళ రోడ్లపైన అడ్డగోలుగా తిరిగేవారిని నియంత్రించి,శాంతిభద్రతల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చొరవ తీసుకోవాలని వారు కోరారు.

## ఇబ్బందికర వైన్స్‌పై చర్యలు తీసుకోండి

### పిడికిటి గోపాల్ చౌదరి




కె.పి.హెచ్.బి. కాలనీ, మేజర్ న్యూస్: ప్రజల కోసం కలిగిస్తున్న ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరు అందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని జేఎన్టీయూ రోడ్ లో గల సాయి బాలాజీ వైన్స్ తొలగించాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా ఇన్చార్జి పిటికెట్ గోపాల్ చౌదరి కె పి హెచ్ బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రజ్జనివాసాల ప్రాంతంలో వైన్స్ ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగా నివాసం ఉండే మహిళలకు, విద్యార్థినిలకు ఇబ్బంది కలిగే విధంగా మద్యం సేవించేవారు వ్యవహరిస్తున్నారని వెంటనే కట్టడి చేయాల్సిందిగా కోరుతూ పిడికిటి గోపాల్ చౌదరి కె.పి.హెచ్.బి. సీఐ వెంకన్నకు వినతిపత్రం సమర్పించారు. ఇబ్బందికరంగా తయారైన వైన్స్ పై పోలీసులు తగు చర్యలు తీసుకొని ఎవరికి ఇబ్బంది కాకుండా వ్యాపారం చేయించుకునేందుకు సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఏసీపీని అభినందించిన షేక్ షాజహాన్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లి ఏసిపిగా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు షేఖ్ షాజహాన్ ఘనంగా సన్మానించారు. సమర్థవంతమైన అధికారి కూకట్పల్లి ఏసిపి గా రావడం పట్ల షేఖ్ షాజహాన్ అభినందనలు తెలియజేశారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉండి అసాంఘిక శక్తులను ఉక్కు పాదంతో అణిచివేసే అధికారిగా పేరు ఉన్న శ్రీనివాసరావు కూకట్పల్లి ఏసీపీగా పదవీ బాధ్యతలు చేపట్టి పౌరులకు సమాజానికి విశేష సేవలు అందించాలని ఫేఖ్ షాజహాన్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే143 జిల్లా నాయకులు ఎర్ర యాకయ్య, కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు మహేందర్, జర్నలిస్టులు సుజాత వరుడు, లక్ష్మీ (ఐ బి ఎన్) తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ స్పోర్ట్స్ సెల్ చైర్మన్‌గా అసదుద్దీన్



సోవ రాజిగ రాడ /వేంజర్ న్యూస్:తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ స్పోర్ట్స్ సెల్ చైర్మన్‌గా సీనియర్ కాంగ్రెస్ నేత, జూబ్లీహిల్స్ నియోజక వర్గం ఇన్‌చార్జి మహ్మద్ అజహరుద్దీన్ తనయుడు మహ్మద్ అసదుద్దీన్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీవీ.శ్రీనివాస్ శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసదుద్దీన్ మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని తనను పార్టీ గుర్తించి ఈ పదవిని అప్పగించడం సంతోషంగా ఉందని అన్నారు. తనపై ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని అసదుద్దీన్ అన్నారు. తనకు ఈ పదవిని ఇచ్చినందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు, సోనియాగాంధీకి, రాహుల్ గాంధీకి, సీఎం రేవంత్‌రెడ్డికి కృాతజ్ఞతలు తెలిపారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీలోని మల్లంపెట్ 25వార్డులోనీ సాయి బాలాజీ ఎంక్లేవ్ లో శనివారం రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మారావుతో కలిసి దుందిగల్ పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. అనంతరం వార్డులో పర్యటించి స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఇలాంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకువస్తే, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, అనంత స్వామి, సీనియర్ నాయకులు ఎంబరి ఆంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ రంగయ్య, 24వ వార్డు ప్రెసిడెంట్ రమేష్, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, నాయకులు మాదాస్ నర్సింగ్ రావు, ఉస్మాన్, మాదాస్ నవీన్, కొటేష్, కుంట్ల నందు, నరహరి, స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల వివక్ష నుంచి తెలంగాణకు విముక్తి కల్పించిన కేసీఆర్ : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుందిగల్ మేజర్ న్యూస్ :దశాబ్దాల వివక్ష నుంచి తెలంగాణకు విముక్తి కల్పించి, దేశానికే స్ఫూర్తినిచ్చేలా.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు, అభిమానులు, సాధారణ ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. జననేతకు అభిమానంతో వినూత్న రీతుల్లో శుభాకాంక్షలు తెలియజేశారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి.. అభిమాన నేత ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థనలు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి కేకును కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.



కూకట్ పల్లి ఏసీపిగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, కూకట్ పల్లి కార్పొరేటర్ కంటెస్టెంట్ శ్రీరామోజు శివ కుమార్ ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పాతూరి వెంకట్రావు, చేవెళ్ల పార్లమెంట్ సెక్రెటరీ ఎన్ఎస్ రాజు, రాంబాబు, నాగేశ్వరరావు, హరిబాబు, శ్రీనివాసరావు, భీమ్ ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం సందీప్, వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో బీసీ కులగన్న చేయాలని తెలంగాణ శాసనసభలో తీర్మానం పెట్టారు తెలంగాణలో ఉన్న బీసీ సంఘాలు 130 బీసీ కుల సంఘాలు అర్షం ప్రకటిస్తూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఆవరణంలో ముఖ్యమంత్రి గారిని బీసీ సంక్షేమ శాఖ మాత్యులను అభినందించి సన్మానించి హర్ష ప్రకటించబడినది ఈ కార్యక్రమంలో సంఘ సహోదరులు చిన్న శ్రీశైలం యాదవ్ దుర్గయ్య గౌడ్ శేఖర్ సాగర సాగర సంగం రాష్ట్ర అధ్యక్షులు లింగం గౌడ్ విక్రమ్ గౌడ్ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు శ్యామ్ కురుమ గారు సిద్ధార్థ శ్యామల గీత పారిశ్రామిక సంఘాల అధ్యక్షులు బాలరాజు గౌడ్ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పదవిలో ఉన్నా.. లేకపోయినా నిత్యం ప్రజల గురించి తపించే వ్యక్తి కెసిఆర్ : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





దుందిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లి ప్రత్యేక తెలంగాణ సాధించి రెండుసార్లు సీఎంగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్‌కు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నిరాశను కలిగించిన, ప్రతిపక్ష నేతగా బాధ్యతలు స్వీకరించి, ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని, పదవిలో ఉన్నా.. లేకపోయినా నిత్యం ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి కెసిఆర్ అని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట బస్టాండ్ లో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి కేకును కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు, మహిళలకు పండ్లను పంపిణి చేశారు.

## బంగారు తెలంగాణ సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన కేసీఆర్ : కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన కేసీఆర్ ఉద్యమ సారథిగా విజయం సాధించారని, ప్రజల ఆకాంక్షను నెరవేర్చి తెలంగాణ జాతిపితగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, తెలంగాణ ఏర్పాటుతో తన కల సాకారం అయిపోయిందని భావించకుండా బంగారు తెలంగాణ సాధన కోసం అహర్నిశలు కృషి చేసారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మా రావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాజిరెడ్డి గోవర్ధన్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మున్నూరు కాపు సంఘం నేతలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మాజీ శాసనసభ సభ్యులు, ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ పుట్టినరోజు సందర్భంగా నివాసంలో మున్నూరు కాపు సంఘం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ యూత్ విభాగం అధ్యక్షులు దేశెట్టి శివ పాల్గొని శాలువతో సత్కరించి, పూల బొకేలు అందించి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని, ఆ భగవంతుడు నెరవేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరికి శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కేంద్ర మాజీ మంత్రి, గారపాటి రేణుకా చౌదరి ని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్రం రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ రేణుకా చౌదరి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరవున పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చున్ను పాషా, గోపాల్ రెడ్డి, యాదగిరి, నయీమ్, రమేష్, అస్లాం, నరేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కళ్ళద్దాల పంపిణీ




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో జనవరి 30 నాడు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి చూపు లోపం ఉన్న విద్యార్థులకు శనివారం నాడు లయన్స్ క్లబ్ ఆఫ్ సనత్ నగర్ వారు ఉచితంగా కళ్ళద్దాలు పంపిణీ చేశారు. కంటి పరీక్ష చేసుకున్న విద్యార్థులలో దాదాపు సగం మంది విద్యార్థులకు కంటి చూపు లోపం వుండడం ఆలోచించ దగిన విషయం అని ప్రిన్సిపాల్ డాక్టర్ అలివేలు మంగమ్మ అన్నారు. లయన్స్ క్లబ్ ప్రతినిదులు జివి రమణారెడ్డి, రామశాస్త్రి, ఆర్కె రెడ్డి ఉచిత కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. వాణి, డా.మాలిక్, డా.పి.వినోద్ కుమార్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# వై జంక్షన్‌లో ప్రమాణం చేసిన నారాయణగూడ ట్రాఫిక్ పోలీసులు..



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నగర సిపి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ట్రాఫిక్ నిర్వహణలో చిత్తశుద్ధిని చూవుతామంటూ హిమాయత్ నగర్ వై జంక్షన్ లో ప్రమాణము చేసిన నారాయణగూడ ట్రాఫిక్ పోలీసు అధికారులు. ట్రాఫిక్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సూచన మేరకు ఏ ఎస్సై గోపాల్ రెడ్డి వై జంక్షన్ లో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులతో శనివారం మధ్యాహ్నం 3 : 45 గంటల ప్రాంతంలో 8 అంశాలపై ప్రమాణము చేయించారు. ప్రతిరోజు సమయానికి విధులకు హాజరై అప్పగించిన పనులను సక్రమంగా నిర్వహిస్తానని , ట్రాఫిక్ నియ, నిబంధనలు నేర్చుకొని వాటిని ప్రజలకు వివరించి ట్రాఫిక్ నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కొరకు పాటుపడుతానని, కూడలిలో ప్రయాణికులకు కనపడే విధంగా ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తానని, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై ట్రాఫిక్ రూల్స్ అమలుపరిచి ప్రమాదాలు జరగకుండా చూస్తానని, నిబంధనలు అతిక్రమించి తిరిగే వాహనాలను, రహదారిపై పార్కు చేసి అంతరాయం కలిగించే వారిపై ,వ్యతిరేక దిశలో ప్రయాణించే వాహనాలపై, ట్రివుల్ రైడింగ్, ఫుట్ పాత్ ఆక్రమణలు ,రేసింగ్ మరియు బైక్ విన్యాసాలపై కఠినంగా వ్యవహరిస్తానని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల ,హెల్మెట్ ధరించకుండా సెల్ఫోన్లో మాట్లాడుతూ, సీటు బెల్టు లేకుండా లైసెన్స్ లేకుండా, మైనర్ డ్రైవింగ్, మితిమీరిన వేగంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారి పట్ల చట్టపరమైన చర్యలు చేపడతానని, రహదారిపై ట్రాఫిక్ అంతరాయాలను తొలగించి ట్రాఫిక్ సజావుగా వెళ్లేలా చూస్తానని ,రోడ్డు ప్రమాద బాధితులకు ప్రథమ చికిత్స అందించి వెంటనే ఆసుపత్రికి తరలించుటకై సహాయపడతానని, భద్రతతో కూడిన ప్రయాణానికి నా విధులను నిర్వహిస్తూ నగర ట్రాఫిక్ పోలీసులకు మంచి పేరు వచ్చేలా కృషి చేస్తానని ప్రమాణం చేశారు. ట్రాఫిక్ పోలీసులలో విధుల పట్ల అంకిత భావాన్ని పెంపొందించి ప్రజల భాగస్వామ్యంతో ట్రాఫిక్ ను సజ్జావుగా నగర రోడ్లపై జరిగేలా చూడటమే తమ కర్తవ్యమని ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్ ఆఫీసర్స్ ధనుంజయ, ఎమ్మెస్ రెడ్డి ,వెంకటరమణ, రవి, పిసీలు మహేష్ ,భరత్, రమణ,జ్యోతి,శాలిని పాల్గొన్నారు

# ఇసిఐఎల్‌లోని రవీంద్రభారతి స్కూల్‌లో సైన్స్ ఎక్స్‌పో వేడుకలు



కాప్రా,మేజర్ న్యూస్ : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఇసిఎల్ లోని రవీంద్ర భారతి స్కూల్ లో సైన్స్ ఎక్సపో భారీ ఎత్తున నిర్వహించారు. ఎల్.కే.జి. నుండి తొమ్మిదో తరగతుల విద్యార్థులు ఈ సైన్స్ ఎక్సపో లో పలు రకాల విజ్ఞానిక ప్రదర్శనలు ప్రదర్శించారు.విద్యార్థులు బిందు సేద్యం, సోలార్ ప్యానెల్ హీటర్, హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్లాంట్, డయాలిసిస్, గుండె పని చేయు విధానం, శాస్త్ర సంబంధిత నమూనాలు, పలు ఆధునిక ప్రదర్శనలు తయారు చేశారు. ఈ కార్యక్రమానికి టి.వి.ఆర్. సాయి విట్టల్,. వి.రమణ , భూమన్న లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ప్రోత్సహించి యాజమాన్యాన్ని పలువిధాలుగా కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీమతి లలిత , డీన్ శ్రీమతి శ్రీదేవి, డిఐ క్రాంతి పాల్గన్నారు.

# పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం






దుండిగల్ మేజర్ న్యూస్ : దుండిగల్ మునిసిపల్ పరిధి గండిమైసమ్మలోని మునిసిపల్ కార్యాలయంలో పలు అభివృాఎద్ధి పనులపై శనివారం కమిషనర్ సత్యనారాయణ, వైస్ చైర్మన్ పద్మారావులతో దుండిగల్ మునిసిపల్ చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ పరిధిలోని ప్రధాన సమస్యలు, దీర్ఘకాలికంగా పరిష్కారం కానీ సమస్యల గురించి చర్చించారు. వచ్చే వర్ష కాలానికి ముందుగానే అసంపూర్తిగా ఉన్న మానువల్ కాప్స్, స్ట్రీట్ లైట్స్, వాకింగ్ ట్రాక్స్, డ్రైనేజీ, రోడ్లు తదితర పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చెయ్యాలని అధికారులకు ఆదేశించారు. ఎండ కాలంను దృాఎష్టిలో పెట్టుకొని నీటి సమస్య ఎద్దడి లేకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, గోపాల్ రెడ్డి, మహేందర్ యాదవ్, భారత్ కుమార్, సాయి యాదవ్, ఏఈ ప్రవీణ్ కుమార్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అభివృాఎద్ధి పనుల్లో భాగంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ తో కలిసి హిమాయత్ నగర్ డివిజన్లో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ ల పనులకు శంకుస్థాపనలు చేశారు. శనివారం హిమాయత్ నగర్ డివిజన్లోని మల్లికార్జున్ నగర్ బస్తి మరియు స్ట్రీట్ నెంబర్ 11 లలో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ బాపు కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలను కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి, జిహెచ్ఎంసి అధికారులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ ,యతి రాజ్, డివిజన్ అధ్యక్షులు యాదగిరి, రాజేందర్, అశ్విన్, శ్రీనివాస్, పడాల శ్రీనివాస్, మన్సూర్, సోహెల్ ,సుదర్శన్ బాబు, సత్యనారాయణ, మాధవి పాల్గొన్నారు.

# అల్లాపూర్‌లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

## కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్



అల్లాపూర్ మేజర్ న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ గాంధీ విగ్రహం వద్ద శనివారం కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ ఆదర్యంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత, తొలి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మాన్య శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి 70వ జన్మదినం సందర్భంగా కార్పొరేటర్ గారు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదినం అల్లాపూర్ డివిజన్ లోని గాయత్రి నగర్ గాంధీ విగ్రహం వద్ద కార్యకర్తల మధ్య జరువుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఉద్యమనేత కేసీఆర్ జన్మదినం భవిష్యత్ తరాల సంక్షేమం కోసం పనిచేసే దార్శనిక నేత కేసీఆర్ వుట్టినరోజు అందరికీ పండుగనేనని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, అన్ని బస్తీ మరియు కాలనీల సంక్షేమ సంఘం అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ బస్తీ అధ్యక్షులు, అనుబంధ కమిటీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, ఏరియా సభా సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళలు అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072